## నెల్లూరు ముచ్చట్లు

[2-వ పేజి కొరవ]

వనియు. అయితే అట్టి అవకాశం యివ్వకుండా బియ్యం నష్టయి యివ్వవలసినదనియు చెప్పిరి. బియ్యం రు 18-4-0 ల పరికారమైతే ధాన్యం ధర రు 145. 146 వరకు పెరుగుతుంది. ధాన్యం రు 142 వంతు కొంటే ఆ త్తరపువారి మిల్లుకు లాభమేగాని, రైతులకు పు 1 కి 3. 4 రూపాయలు నష్టమని రైతుల వాదం. * * *

కిరాసిన్-బొగ్గులు: బొగ్గులు బస్తా 1-కి రు 2-8-0 లనుండి రు 2-10-0లకు పెంచినట్లు కలెక్టరువారి ప్రకటన—అక్టోబరు 1 తేదినుండి ఫైరేటు అమలులోకి వచ్చింది—

కిరాసినుకు గం 1 కి 0-0-5 లు గూడా హెచ్చింది. కిరసిను ఇప్పటివరకు 700 టన్నులవరకు సిల్వ చేకూరింది. కాని అక్టోబరు 1 తేదినుండి బియ్యం రేషన్ డి 1-కి 10 యూనిట్లు (10 పావుసేర్లు) కు తక్కువ వుంటేవారికంతా నె 1-కి 2 గుండ్లు, 10 యూనిట్లకు పైబడ్డవారికి 3 గుండ్లుగానిర్ణయించారట. ఇది యేమాత్రం చాలదు. ఇప్పుడు లభమం నెలకు ప్రతివారికి 7, 8 గుడ్ల లభిస్తుంటేనే కష్టాంకరముగా వుంటే యిక 2-3 గుండ్లయితే ఇక ఏలాతలిస్తారో చూడండి. అక్టోబరు 15 తేది నుంచైనా కిరసిలరేషను పెంచకపోతే లాభంలేదు.

---

## రాయిగారి రాచకీయాలు.

(2-వ కాలం కొరవ)

అనుసాధ్యమే. బ్రహ్మచర్యము దేహానికి ఓజస్సును తేజస్సును ప్రసాదిస్తుంది. మానవులంతా సత్యాహింసల నవలంబిస్తూ, అసత్యాన్నీ, దౌర్జన్యాన్ని పూర్తిగా విసర్జించాలి. ప్రేమపరిప్లావితమైన హృదయాలతో వారు తమ జీవికలను సాగించాలి. పరిశ్రమలలో కేంద్రీకరణ నియంతృత్వానికి, వనబల వృద్ధియోగానికే దారితీస్తుంది. సామాన్య మానవునకు స్వేచ్ఛ ఎక్కువగా వుండాలి. అది స్వైరవిహారంగా వుండకూడదు. సామాన్య మానవులు ప్రభుత్వయంత్రానికి మరలుగా వుండకూడదు. వర్గ కలహములు ప్రోత్సహింపబడకూడదు. వర్గ సామరస్యమే వర్ధిల్లాలి, ధనికుల హృదయాలు మన త్యాగబలంచేత కఠోరమగు దాసుభవంచేత మార్చబడాలి.

---

## కావలి డి. ము. కోర్టులో

అసలు నె 123/41 ఇ. పి. 101/44.

వాది: B. Welsh దొరసాని

ప్రతివాది 1 యామర్తి లక్ష్మమ్మవగైరా

యీక్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు స్థిరాస్తిని 12-10-44 తేది సాయంత్రం 5 గంటలకు బహిరంగముగా యేలము అమ్మబడును.

షెడ్యూలు

కావలి తాలూకా కావలి సబ్‌రిజిష్టరులో చేరిన లోగోలు గ్రామములో ప్రతివాదుల యిండ్లు కాళీ స్థలమునకు హద్దులు.

తూర్పుదారి, దక్షిణమును గనివినేని రామానాయుడు స్థలము, పడమర వాది స్థలము కొంతవరకు అంటోని స్థలము, వుత్తరము దుగ్గిరాల పోలయ్య ఆరవమయినవట్ స్థలం యిండ్లు యీ హద్దులలోని 2 చూలములపట్టు, 3 అంకణములుగల పూరియిల్లు 1 కురుమాడు చపారం 3 అంకణములు పీట పై కప్పు సామానులు, తల్పులు ద్వారబంధములు అడుగు స్థలము కాళీ స్థలము 30 అంకణములు క్రయం రు 100.

యం. రామస్వామిఅయ్యరు, బి. ఏ.,
వాది ప్లీడరు.

## యుద్ధ పురాణం

ఇంగ్లీష్ ఛానల్ ఫ్రెంచి తీరాన కెలె మిత్రవశమైనది. డోవర్‌లో ఆనందోత్సవం జరిగింది.

సీక్‌ఫ్రిడ్ రక్షణశ్రేణిలో జర్మనుల నిరోధం తీవ్రాతితీవ్రంగానే వుంటున్నప్పటికీ, శ్రేణిలో గండి పడిందని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నారు.

హాలెండుతీరాన, దక్షిణ ప్రాన్సులో, తూర్పు ప్రాన్సులో సంఘర్షణం యధావిధిగా జరుగుతున్నవి. ఫైకీలయిన జర్మనుల కథనం ప్రకారం రేడియో కంట్రోలుగల టాంకులు జర్మనులు ఉపయోగిస్తున్నారు.

వార్సాలో నష్టయిలుదాలక, ఆదినష్టబలాలు అందక పోలిష్ సైన్యములు జర్మనులకు లొంగిపోయినవి. రష్యాసేనలు ఎస్తోనియాను వాకేదెర విడిపించి, డాగోదీవిని ఆక్రమించి, లట్వియా రాజధానిరీగాపై క్రమ్ముకుంటున్నవి. కొన్ని సోవియట్ దళములు హంగరీలో ట్రాన్సిల్వేనియా గడ్డవలది పోతున్నవి, మరికొన్ని యుగోస్లావియాలో టిటో దళములతో కలసి అనేక పనపదాలను జర్మనుల పికికలినుంచి విడిపిస్తున్నవి. జర్మనుల ఇటలీ-యుగోస్లావియా రైల్ రహదార్లలో గండి కొట్టబడినది. ఇటలీలో గోతిక్ రక్షణశ్రేణిని ఛేదించేయత్నంలో మిత్రసేనలు నిమగ్నమైయున్నవి, ఆల్బేనియాలు దిగిన మిత్రదళముల చర్యల పర్యవసానం ఇంకా తెలియరాలేదు. గ్రీస్‌లో జర్మనులు కోరింత్‌కాల్వపై ఆటంకాలు కల్పించేయత్నంలో వున్నారు.

చైనా తూర్పుకోస్తాన జపానుదళములు దిగి, ఫూచో అభిముఖమైపోతున్నవి. హాంకాంగ్, షాంగేల మధ్య ఫూచౌవునికి. టిడ్డింరోడ్‌లో జపాను దళములతో సంఘర్షణలు వుంటూవున్నవి. మిత్రదళ పురోగమనం జరుగుతున్నది. పసిఫిక్‌లో పాలా దీవులపై దండయాత్రజరిగిన ఫలితంగా ఆద్వీప సమూహంలోని రెండుతావులు మిత్రబలవశమైనవి.

## నెల్లూరు డి. ము. కోర్టులో

S. C. S. No. 220/44.

వాది: పోతరాజు వెంకసుబ్బయ్య

ప్రతివాది: దేపూరు వురఫ్ కావలి పెంచలయ్య.

ప్రతివాదికి తెలియచేయునది ఏమనగా:—

యీ నెంబరున వాది పేమీద ప్రాంసరీనోటును బట్టి రు 190-0-0 లకు దావాచేసియున్నందున మీకు నోటీసునిమిత్తం తే 12-10-44 దికి వాయిదా వేసియున్నారు. గనుక సదరు తేదీ వుదయం 10 గంటలకు పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణ తెలుపుకునేది. లేనియెడల మీ ఎరోక్షమున విచారించబడునని తెలపడమైనది.

ఎ. సుబ్రహ్మణ్యం.
బి. ఎ. బి. యల్.
వాది ప్లీడరు.

యం. వి. అగ్రహారం,
నెల్లూరు. 2-10-44.


వినాయకలో ★

పాంచోలి ఆర్టువారి

POONJI

★ పూంజి ★

6—10—44 నుండి

రాగిణి, జయంత్, మనోరమ, బేబి అఖ్తార్.

టిక్కెట్లకై త్వరపడుడు.

తరువాతచిత్రం మహమ్మదీయులచిత్రం:

"NAJMA" "నజ్మా"

అశోక్‌కుమార్ - వీణ - యాకూబ్.

త్వరలో:—ఢాకాసేన్, రామరాజ్య కాదంబరీ 'మనోరమ'


## ప్రకటన.

నెల్లూరు తాలూకా పరిగొండ మజరా రాఘారువారికంద్రిగ గ్రామకాపురస్తురాలు అల్లూరు సుబ్బరామిరెడ్డి భార్య కమలమ్మ వుంటినవల్ల తెలియచేయడమేమనగా,—

నెల్లూరు శ్రీ రాఘారువారి కంద్రిగ కాపురస్తుడు కుసుమల నాగయ్య అనునతను నా పేర తే 21-2-1938 తేదిన రు 200-0-0 లుకు వ్రాయించి యిచ్చిన అస్సాదినోటుమూసం దస్తావేజును అట్టి నెల్లూరు డిస్ట్రిక్టు మునసఫుకోర్టులో దావాచేయుటకుగా 30-9-44 తేదిన తీసుకొని పోవుచుండగా దారిలో యెచ్చటనో పడిపోయినది. ఆ దస్తావేజున్ను దానికి సంబంధించిన రెండు ప్రోనోట్లున్నూవుండి కవరులో పెట్టివున్నవి. అందరు యెవరికైనా దొరికినయెడల సదరు నాఅడ్రసుకు చేర్పవలసినదిగా ప్రార్థన.

—అల్లూరు కమలమ్మ


గొల్లభామ మార్కు





పాలడబ్బాలు ప్రాపువచ్చింది.

పెద్ద డబ్బా 1-0-0

చేద్దుటాకు 0-0-2

దొరుకుచోటు:

పొత్తూరు లక్ష్మయ్యశెట్టి & సన్సు, నెల్లూరు



దీ నెల్లూర్ ట్రేడ్స్, ఏలములు: మీరేది అమ్మదలచినను మా ఏలములో అమ్మకండి. (మంచిధరలకు) మా షెలములు తప్పక దయచేసి మీకు కావలసినది కొనండి. మా ఏలము తారీఖు, వైవరము పత్రికలో ప్రకటింపబడును.

29, అత్తితోట అగ్రహారం. :: నెల్లూరు.

